## చెత్తతో పంచాయితీలకు ఆదాయాన్ని పెంచుకోవాలి : డిపిఓ శ్రీధర్‌రెడ్డి



**మనుబోలు జూన్ 4 ప్రభాతవార్త** చెత్త ద్వారా పంచాయితీలకు ఆదాయాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని మడమనూరు గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారాలు వేయరాదన్నారు. తడి చెత్త పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. చెత్తను ఎలా తీసుకెళ్తున్నారు అని ఇంటింటికి వెళ్ళి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్దకు చెత్త బండి వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలన్నారు. మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అందులో ప్లాస్టిక్ కవర్లు చెత్తా చెదారాలు వేయరాదన్నారు. చెత్త సంపద కేంద్రం ద్వారా అదనపు ఆదాయాన్ని పొంద వచ్చునన్నారు. చెత్త సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు ఎలా తయారు చేస్తున్నారు. ఎంత ఆదాయాన్ని పొందారో అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ నారాయణ,కార్యదర్శి బాబురెడ్డి, ఉపసర్పంచ్, సుధీర్, టిడిపి నాయకులు నూనె లక్ష్మయ్య ఉన్నారు.

## పెనుబల్లిలో స్థల వివాదం- దాడి



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామంలో కొంతకాలంగా బంధువుల మధ్య స్థల వివాదం జరుగుతోంది. పోలీసులు కధనం మేరకు తక్కిడి హరికృష్ణ అనే వ్యక్తి తన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడంతో పెద నాన్న కుమారులైన యానాదయ్యతో వివాదం మొదలైంది. దీంతో హరికృష్ణా గత మూడు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం నాడు పోలీసులు గ్రామానికి వెళ్ళి విచారణ చేపట్టారు. స్థలం వివాదానికి దిగిన వారిని పోలీస్ స్టేసన్‌కు రావాలని ఆయన ఆదేశించారు. పోలీసులకు పిర్యాదు చేశారనే కోపంతో యానాయదయ్య అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి హరికృష్ణ దంపతులపై దాడి చేశారు. దీంతో గాయాపడిన దంపతులను బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. తమ స్థలంలో తాము ఇంటి నిర్మాణం చేపడుతుంటే అన్యాయంగా తమపై పెద్ద నాన్నకుమారులు దాడి చేశారని వారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కున్నారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎ.ఎస్‌ఐ వెంకయ్య బాధితుల వద్ద హాస్పటల్‌లో వాంగ్మూలం తీసుకున్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



మనుబోలు జులై 4 ప్రభాతవార్త మండల కేంద్రంలోని తాహసిల్దారు కార్యాల యంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ అరుణ్ తేజా మీడియాతో మాట్లాడుతు దేశం కోసం ధైర్యంగా పోరాడి ధర్మం కోసం మరణాన్ని సైతం తృణప్రా యంగా భావించిన అమరుడని దేశం కోసం ధర్మం కోసం బ్రిటిష్ మతోన్మాద పైశాచికత్వ పిశాచాలు భారతీ యులపై జరిపిన దారుణ మారణకాండ చర్యలకు ఎదుగు తిరిగి ఎలుగెత్తి చాటిన మహానీయుడనీ భారతీ యులు అందరు గర్వపడే చిరస్మరణీయుడు అని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కు మార్, విఆర్‌ఓలు నాగార్జునరెడ్డి, నాగేశ్వరరావు, బుజ్జయ్య, సురేంద్ర,వెంకయ్య, విలేజి సర్వేయర్లు, వంశీ రాజేశ్వరీ, మంజుషా, సిబ్బంది తిరిపాలు,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**దగదర్తి, జులై 4, ప్రభాతవార్త** గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు నుంచి కావలికి వెళ్ళు జాతీయ రహదారి 16పై సున్నంబట్టి ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తిని ఈనెల 2న తెల్లవారు జామున సుమారు 3గంటల ప్రాంతంలో ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఆ వ్యక్తిని గవర్నమెంట్ హాస్పిటల్‌కి అంబులెన్స్ ద్వారా చేర్చడం జరిగింది. కావలి గవర్నమెంట్ హాస్పిటల్ నందు సదరు గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఎస్సై జంపని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## చెత్త వేయించిన ఘటనపై స్పందించిన వైసీపీ నాయకులు



**ఇందుకూరుపేట, జులై 4, ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గంలో మరోసారి చెత్త వివాదం చర్చకు కేంద్రంగా మారింది. శ్రీచాముండేశ్వరి దేవాలయం వద్ద చెత్త వేయించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ట్రేడ్ యూనియన్ కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు రూప్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకర్ల సమావేశంలో చెత్త వేయించిన వ్యక్తిపై ఇప్పటి వరకు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలపై బీజేపీ నాయకులు నోరు మెదపకపోవడాన్ని ఆశ్చర్యంగా పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు భంగపర్చేలా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ.. స్థానిక శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గంగపట్నం సర్పంచ్ సాయి నిరంజన్, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పంబాల జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మేడా శేఖర్‌రెడ్డి, గుడి విజయ్ కుమార్‌రెడ్డి, పల్లిపాలెం పకీరు పాల్గొన్నారు.

## రవాణా శాఖ అధికారుల మెరుపు దాడులు

### - 3 స్కూల్ బస్సులకు అపరాధ రుసుం విధింపు



**కందుకూరు, జులై 4, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో శుక్రవారం రవాణా శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలు లేని మూడు స్కూల్ బస్సులకు అపరాధ రుసుం విధించారు. కందుకూరు ప్రాంతీయ రవాణశాఖ అధికారి టీవీ ఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో కందుకూరు మోటార్ వాహనాలను తనిఖీ అధికారి జే.అనిల్ కుమార్, స్కూల్, కాలేజీ బస్సులపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి స్కూల్, కాలేజీ యాజమాన్యాల వారు బస్సులకు టాక్స్‌లు విధిగా చెల్లిం చాలని, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ ధృవపత్రాలు, చెల్లుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అనుభం కలిగి యున్న డ్రైవర్లు మాత్రమే వాహనాలను నడపాలని, ప్రతి బస్సులో సహాయకుడు తప్పని సరిగా ఉండాలని తెలియజేశారు. నిరంతరం పాఠశాల బస్సులపై పర్యవేక్షణ చేస్తామని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా.. ఇద్దరికి స్వల్ప గాయాలు



**సైదాపురం, జులై 4 ,ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని తహ శీల్దార్ కార్యాలయం సమీపంలో మైనింగ్‌కు కూలీలతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. సైదాపురం గ్రామం నుంచి జోగిపల్లి ప్రాంతంలో ఉన్న మైనింగ్ కంపెనీకి కూలి పనుల నిమిత్తం ఆటోలో 8 మంది వెళ్తుండగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



**నెల్లూరు క్రైమ్ జులై 4, ప్రభాతవార్త:** కేరళ ఎక్స్ ప్రెస్ ఢీకొనడంతో గుర్తుతెనే వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక వేదయపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మృతునికి 3540 ఏళ్ళ మధ్య వయసు ఉంటుందని, బిస్కెట్, బ్లాక్ రంగు ఫుల్ హాండ్స్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ధరించి ఉన్నాడని, కుడి చేతిపై ఎస్‌ఎల్‌టి అనే అక్షరాలు, ఎడమ ఛాతిమీద ఎస్ అనే అక్షరం పచ్చ బొట్టులుగా ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకుని, దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి నెల్లూరు ఆర్పి ఎస్ ఐ హరిచందన కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా దారుల అరెస్టు

### - 4 కిలోల గంజాయి స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, జులై 4, ప్రభాతవార్త :** రైళ్లలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను నెల్లూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకు న్నారు. వీరిలో ఒక బాల నేరస్థుడు ఉండడం గమనార్హం. ఈ సంఘటన సంబంధించిన వివరాలను శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే డిఎస్పి మురళీకృష్ణ వివరించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు ఈగల్ ఐజి ఆర్. కే రవి కృష్ణ, రైల్వే డిఐజి సత్య ఏసుబాబుల ఆదేశాలతో రైళ్ళ ద్వారా గంజాయి రవాణా పై రైల్వే డిఎస్పి మురళీకృష్ణ పర్యవేక్షణలో సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం టాటా నగర్ ఎర్నాకులం రైలు నుండి దిగిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడటంతో, వారి బ్యాగులను తనిఖీ చేయగా గంజాయిని ప్యాకెట్ల రూపంలో చెన్నైకి తీసుకు వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన బిష్ణు షబ్బర్ అనే వ్యక్తితో పాటు అదే ప్రాంతానికి చెందిన మరో బాలుడు కలిసి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని డిఎస్పీ తెలిపారు. వారి వద్ద నుండి రెండు ప్యాకెట్లలో పార్సిల్ చేసిన నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 80వేలు ఉంటుందని ఆయన తెలిపారు. జిఆర్పీ ఎస్సై హరి చందన కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన రైల్వే సీఐ సుధాకర్, ఎస్సైలు మాలకొండయ్య, నారాయణ, పీసీలు వెంకటేశ్వర్లు, మణికంఠలను గుంతకల్లు రైల్వే ఎస్పి, డీఎస్పీలు అభినందించారు.

## జోనల్ వర్క్ షాప్ వద్ద ధర్నా




**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ ప్రాంతంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఓయూ సెక్రటరీ టి. రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పాత పద్ధతుల్లోనే రెఫరల్ ఆస్పత్రుల ద్వారా వైద్య సదుపాయాలు అందించాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆర్టీసీలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసి పదోన్నతులకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. వర్క్‌షాప్ కార్యదర్శి బాషా, నేతలు బాబురావు, వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ ఆనంద్ కె. శ్రీనివాసరావు, ఉమా, ఉన్నారు.

## వైభవంగా గురిపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు ప్రారంభం



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 22వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సాయి సహస్ర నామార్చన, తదితర కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ , పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బేరాల శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సాయినామ భజన, సత్సంగ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా సీతారామరాజు జయంతి వేడుకలు



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్యం ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, టైపిస్ట్ సురేష్, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మొబైల్ అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, జులై 4, ప్రభాతవార్త : కోవూరు నియోజ కవర్గ పరిధిలోని కోవూరు కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన పాడి రైతులు మొబైల్ అంబులెన్స్ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య, డాక్టర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శాంతినగర్‌లో పశువైద్యశాలలో నాలుగు మండలాలకు సంబంధించిన పశు వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అంబులెన్స్ సేవలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ తిరుమలేష్, డాక్టర్ సురేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ ప్రీతిసాల్మన్, డాక్టర్ షబానా, డాక్టర్ గౌతమ్, డాక్టర్ చంద్రమోహన్, తదితరులు ఉన్నారు.

## మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం డిఆర్



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** నైతిక విలువలకు, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (డిఆర్) అని డాక్టర్ రామ్‌సెంటర్ డైరక్టర్ కూనం తాతిరెడ్డి తెలియచేశారు. డాక్టర్ డిఆర్ జయంతి సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి జొన్నాయగుంటలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం డిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్‌సెంటర్ డైరక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్‌సెంటర్ సభ్యులు, జెబి డిగ్రి కళాశాల పిడి డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. లక్షలాది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాదాత డిఆర్ అని తెలియచేశారు. పేదరిక నిర్మూలనకు విద్యాసంస్థలను స్థాపించారని తెలియచేశారు. కార్మికులుగా ఎవరూ ఉండరాదని, పిల్లలను బాగా శ్రద్ధగా చదివించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి చేయడం జరిగింది. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కారక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, శ్యామల, మంజుల, సచివాలయాల కార్యదర్శులు శైలజ, పవనికుమారి, ఎఎన్‌ఎమ్ మస్పరిన్, ఆశాకర్యకర్త రత్నం, అంగన్‌వాడీ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళులర్పించిన తటవర్తి



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** మృధుస్వభావి, ఆర్థిక నిపుణుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తొలి ఆర్య వైశ్య ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణంలోని తటవర్తి నివాసం నందు రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొణిజేటి రోశయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సాగునీటిపారుదలను పరిశీలించిన ఎస్సీ దేశనాయక్



**అల్లూరు,జులై 4 ప్రభాతవార్త:** అల్లూరు మండలంలోని సాగు నీటిమట్టాల వద్ద ఉన్న పాలిం షర్టులను శుక్ర వారం ఇరిగేషన్ ఎస్సీ దేశ నాయక్ పరిశీలించారు. ముందుగా కోనంపాడు. మోపూరు పాలిం షెటర్స్. ఏ టీఎస్. చిన్న మట్టం వద్ద ఉన్న షెటర్లను ఆయన పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్. డి ఈ.పెంచలయ్య సాగునీటి సంఘాల అధ్యక్షులుతో కలిసి పరిశీలించారు. అనంతరం అల్లూరు లోని ఇరిగేషన్ బంగ్లా వద్ద విలేకరులతో ఎస్సీ దేశ నాయక్ మాట్లాడుతూ నీటిపారుదల మట్టాల వద్ద లీకేజీలు అరికట్టేందుకు అవసరమైన చోట షెటర్ల రిపేర్లకు ప్రతిపాదన పంపాలని అధికారులు ఆదేశించాడు. రైతాంగానికి సాగునీరు అందించడంలో రాజి పడొద్దని. లైనింగ్ పనులతో సాగునీటి కాలువలు ఆధునికరించేందుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ.సుధీర్. రేబాల శంకర్ రెడ్డి. సామంతల పరంధామ రెడ్డి. మేడ కృష్ణా రెడ్డి. నీలపు రెడ్డి హరీష్ కుమార్ రెడ్డి. కలికి శేఖర్ రెడ్డి. కాళహస్తి వెంకటేశ్వర్లు. అంబటి రాజేంద్ర. ఆట తిరుమల తదితరులు పాల్గొన్నారు

## గ్రామదేవత శ్రీ రాపూరమ్మ తల్లికి ఘనంగా పొంగళ్ళు

**రాపూరు,జులై4ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లికి పొంగళ్ళు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం పలు వీధుల నుండి అమ్మవారి భక్తులు తలపై బుట్టలలో పొంగళ్ళు,పూజా సామాను నెత్తిన పెట్టుకోని తప్పెట్ల మోతలతో అమ్మవారి ఆలయానికి చేరుకోని భక్తితో పొంగళ్ళు నిర్వహించి, రాపూరమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పూజా, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎస్సీ కాలనీ వాసుల స్మశానానికి రోడ్డు ఏర్పాటు



రాపూరు,జులై4ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని ఎస్సీ కాలనీలకు సంబందించిన స్మశానానికి వెళ్లేందుకు దారి కోసం శుక్రవారం గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ, ఆధ్వర్యంలో మట్టి రోడ్డు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఎన్నో దశాబ్దాలుగా ఈ స్మశానానికి దారి లేకపోవడంతో ఎవరైనా మరణించినప్పుటు ఇక్కడకు వెళ్లేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను ఎస్సీ కాలనీ వాసులంతా కలసి సర్పంచ్‌కు తెలపడంతో ఆమె పంచాయితీ నిధుల నుండి ఈ స్మశానాకి రోడ్డు వేసేందుకు ముందుగా మట్టిని తోలించి గ్రావెల్ రోడ్డును ఏర్పాటు చేశారు.ఎన్నో ఎళ్ళుగా వున్న స్మశానానికి రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ భూపతి జయమ్మకు ఎస్సీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.కార్యదర్శి కవిత, టిడిపి నాయకుడు కూనిపోగు కన్నయ్య, ఎస్‌టీ నాయకుడు భూపతి జయరామయ్య తదితరులన్నారు.

## ఈ సెట్‌లో ప్రతిభ చూపిన జెమ్స్ పూర్వ విద్యార్థినికి అభినందన



రాపూరు,జులై4ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకోని అగ్రికల్చర్ డిప్లొమో పూర్తి చేసి 2025 ఈ సెట్‌లో రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు సాధించిన పూర్వ విద్యార్థినీ రేవూరు నిషితను శుక్రవారం జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి, ఇతర ఆద్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సెట్‌లో ర్యాంకు సాధించిన నిషిత మాట్లాడుతూ తనకు జెమ్స్ పాఠశాలలో ఆధ్యాపకులు చేసిన నాణ్యమైన బోధనతోనే తాను ఈ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. తనకు ఈ స్థాయిలో ర్యాంకు రావడానికి కారణమైన జెమ్స్ కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డికి ఇతర ఆధ్యపకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు నరేంద్ర, తదితరులున్నారు.

## రొట్టెల పండుగకు బందోబస్తు



అనుమసముద్రంపేట, జులై 4, ప్రభాతవార్త : ఆదివారం నుండి నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ సందర్భంగా ఏఎస్‌పేట దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంగం సిఐ కె.వేమారెడ్డి స్థానిక ఎస్ఐ ఎ.సైదులు తో కలిసి బందోబస్తు, ట్రాఫిక్ తదితర అంశాలను శుక్రవారం పరిశీలించారు. భక్తులు వచ్చే రహదారులతోపాటు వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. భక్తులకు కల్పించాల్సిన బందోబస్తు నుదర్గాలో క్యూలైన్ల ఏర్పాట్లకు సంబంధించి ఎస్ఐకి తగు సలహాలు ,సూచనలు చేశారు. ప్రస్తుతం రొట్టెల పండుగకు 80మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు సిఐ తెలిపారు. నెల్లూరు నుండి వచ్చే వాహనాలను మియాజాన్ తోటలో , ఆత్మకూరు సైడ్ నుండి వచ్చే వాహనాలను ఖాజా మైదాన్‌తోపాటు పీర్ల మాన్యంలో వాహనాలను పార్కింగ్ చేసేటట్టు పరిశీలించారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకొని తిరిగి వెళ్ళేలా పోలీస్ శాఖ తరపునుండి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని సిఐ వేమారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండుగను విజయవంతం చేద్దాం తహసిల్దార్, ఎంపిడిఓలు



అనుమసముద్రంపేట,జులై4,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్‌స్వామివారి దర్గాకు ఈనెల 6వ తేదీన నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని తహసిల్దార్ కె.అనిల్‌కుమార్, ఎంపిడిఓ ప్రసన్నకుమారిలు తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఆర్‌డిఓ ఆదేశాల మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో తహసిల్దార్, ఎంపిడిఓలతోపాటు దర్గా ఇఓ షేక్ మొహమ్మద్ హుస్సేన్, ఎస్ఐ ఎ.సైదులు, సర్పంచ్ షేక్ జిలానీబాషా, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏ శాఖల వారు ఏఏ ఏర్పాట్లు చేయాలనే విషయాలను వివరించారు. దర్గా ఇఓ హుసేన్ మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు ప్రత్యేక షామియానాలు, వాన వచ్చిన ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు , ఫ్యాన్లు, అన్నదానం ఏర్పాట్లు, చల్లటి తాగునీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల రాకను బట్టి వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆదేశాల మేరకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పంచాయతీవారు గ్రామంలో పారిశుధ్యం ఏర్పాట్లు చేస్తారని ఎంపిడిఓ తెలిపారు. రెవెన్యూ తరపున విఆర్‌ఓలు, విఆర్‌ఎలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో తిరుగుతూ పర్యవేక్షిస్తారని తహసిల్దార్ తెలిపారు. భక్తుల భద్రతకై కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నామని ఎస్ఐ సైదులు తెలిపారు. విఆర్‌ఓలు కృష్ణప్రసాద్, రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు షఫీఫ్, వినయ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల శాతాన్ని ఘననీయంగా పెంచాలి



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచేలా సమిష్టి కృషి జరపాలని ఆర్‌జేడీ జయలక్ష్మిఅన్నారు.స్థానిక ఐసీడీఎస్‌కార్యాల యంలో సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రాథమిక దశ నుంచి వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటిస్తూ రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తులను ప్రతి నెల 10వ తేదీ లోగా చేపట్టి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ప్రాథమిక దశ నుంచి చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావం చూపాలన్నారు. క్రమం తప్పకుండా సీడీపీవోలు, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేపట్టి అంగన్‌వాడీ కార్యకర్తల్లో బాధ్యత మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మన్నెమాలను పరామర్శించిన డాక్టర్ ప్రభాకర్‌నాయుడు



కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త కావలి వ్యవసాయ కమిటి మాజీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ గురువారం రాత్రి స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకున్న ప్రజావైద్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డిని ఫోన్ ద్వారా శుక్రవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మృతికి గల కారణాలను సుకుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తం చేయడం జరిగింది. సుకుమార్‌రెడ్డి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది.

## ప్రతి విద్యార్థి పాఠశాలలో తల్లి పేరుతో మొక్కను నాటాలి



**మనుబోలు జులై 4 ప్రభాతవార్త** ఈనెల 10న మండలంలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ ను నిర్వహించాలని ఎంఈఓ వసంతకుమారి తెలిపారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. పాఠశాలలకు అన్ని తరగతులకు చెందిన తల్లిదండ్రులు కచ్చితంగా హాజరు అయ్యేలా ఆహ్వానాలను పంపించాలన్నారు. ప్రతి విద్యార్థి చేత అమ్మ పేరుతో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటాలన్నారు. తల్లి పాదాలకు పూజ నిర్వహించాలన్నారు. తల్లికి వందనం విద్యార్థి ఖాతాలో నమోదు కాకపోతే నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెగా పిటిఎంను జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## 25 వరకు సర్వీసు క్యాంపుల నిర్వహణ

**నెల్లూరు,జులై4 ప్రభాతవార్త-విద్య :** 25 వరకు దక్షిణ దేశంలోని అన్నీ తమ డీలర్‌షిప్‌ల్లో వాహనాలకు సర్వీసు క్యాంపెయిన్ నిర్వహించటం జరుగుతుందని టయోటా కిర్లోస్కర్‌మోటార్స్ సేల్స్,సర్వీస్ సౌత్ రీజియన్ చీఫ్ రెప్రజెంటేటివ్ వైలసన్ సిగామణి తెలిపారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ కాంపెయిన్‌లో భాగంగా టైర్స్, బ్యాటరీ పరీక్షలతో పాటూ 20 పాయింట్ల ఉచిత హహనతనిఖీలను చేయటం జరుగుతుందన్నారు. అలాగే లేబర్ చార్జీల మీద 10శాతం , టిగ్లోస్, మాన్‌సూన్‌కేర్ ప్యాకేజీ పై 10శాతం రాయితీ ఉంటుందన్నారు. తమ వినియోగదారులకు పూర్తిస్థాయి మద్దతును ఇచ్చేందుకు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. దక్షిణ దేశవ్యాప్తంగా వినియోగదారులకు సౌకర్యాల కోసం ఈ కాంపెయిన్స్‌ను నిర్వహించటం సంతోషంగా ఉందని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగూరులో సుపరిపాలనలో తొలి అడుగు



మర్రిపాడు,జులై4,ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎఎంసి ఛైర్మెన్ జనార్ధన్ నాయుడు , మండల టిడిపి సీనియర్ నాయకులు శాఖమూరి నారాయణ, కర్రావుల శ్రీనివాసులు, వెలగాల వెంకటేశ్వర్లు, చంద్రబాబు, గుర్రం నాగేశ్వరరావ్ , వైస్ సర్పంచ్ ఏలూరు శివప్రసాద్, ఏలూరు రమణయ్య, ఏలూరు రామచంద్రయ్య, ఏలూరు రమేష్ , పైడి పెద్దమస్తాన్, సోంపల్లి జయరామయ్య, సత్యాల గోపి, సత్యాల పెదబాబు అన్న మస్తాన్, కన్నెమరకల వెంకటేశ్వర్లు, తోడేటి నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## ఇండో సోల్ వద్దు పొలాలే ముద్దు.. కరేడు గ్రామ సభలో ప్రజల నినాదం



**ఉలవపాడు, జులై 4 ,ప్రభాతవార్త** ఇండో సోల్ సోలార్ కంపెనీకి వ్యవసాయ భూములు ఇవ్వబోమని కరేడు గ్రామ ప్రజలు గ్రామ సభలో స్పష్టం చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఉలవపాడు మండలంలోని కరేడు లో గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో సుమారు 2 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. కరేడు గ్రామ పంచాయతీలోని 22 పైగా నివాస ప్రాంత ప్రజలు గ్రామ సభకు హాజరయ్యారు. 2 పంటలు పండే తమ వ్యవసాయ భూములను ఇండోసోల్ సోలార్ కంపెనీ కోసం భూసేకరణ చేయాలనుకోవడం అన్యాయమని ప్రజలు అన్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేయటంతో పాటు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. గత ఆదివారం జాతీయ రహదారిపై రాస్తారోకో జరిపిన రైతులపై పోలీసులు కేసు నమోదు చేయడం అక్రమమని ప్రజలు తెలిపారు. ఈ కేసులో రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో ఎక్కడ రైతులు అనే పదమే లేకపోవడం ఏమిటని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. అధికారులతో పాటు శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఆయన కూడా భూసేకరణకు వ్యతిరేకించారు.

## టీడీపీ అధ్యక్షులకు సన్మానం



లింగసముద్రం, జులై 4, ప్రభాతవార్త మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన పూరిమెట్ల గురునాథంను అంబేద్కర్ నగర్‌కు చెందిన పులి వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకను నిర్వహించి అనంతరం గురునాథంను శాలువాతో సత్కరించారు. అదే విధంగా లింగసముద్రం గ్రామ టీడీపీ అధ్యక్షులు పాలంకి ప్రసాద్‌ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణా మాసోత్సవం




**సంగం జులై 4 ప్రభాతవార్త** మండల కేంద్రమైన సంగంలో డాక్టర్ అశోక్‌కుమార్, వైద్యసిబ్బంది డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో డార్మెంటరీ, వంట గది, సరుకులు నిలువ ఉండే గదులను డాక్టర్ అశోక్‌కుమార్ పరిశీలించారు. డెంగ్యూ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాస్టల్స్‌లో నివాసం ఉంటున్న విద్యార్థి నులకు రక్తహీనత (హెచ్‌బి) పరీక్షలు మరియు అనారోగ్యంతో బాధపడే పిల్లలను వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఆరోగ్య విస్తరణాధికారి, ఆరోగ్య పర్యవేక్షకులు, ఎంఎల్‌హెచ్‌లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశావాలింటరీస్ పాల్గొన్నారు.

## స్వర్గీయ వంగవీటిరంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత వంగవీటి మోహన్‌రంగా 78వ జయంతి సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పట్టణంలోని మా గుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులో ఉన్న స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా కాంస్య విగ్రహానికి శుక్రవారం పూలమాలలువేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. స్వర్గీయ రంగా మనకు దూరమై 37 సంవత్సరాలు అయినా, ఆయన చేసిన కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రంగా విగ్రహ కమిటి కన్వీనర్ దేవరకొండ శ్రీనివాసులు, పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ మున్సిపల్‌ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, రంగా అభిమానులు, కాపునేతలు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## పందలపాడు గ్రామంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కందుకూరు, జులై 4, ప్రభాతవార్త** కందు కూరు మండలం పందలపాడు గ్రామంలోని జాషువాకాలనీలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే పందలపాడు గ్రామంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారని, రానున్న రోజుల్లో ఇదే తరహాలో సహకారం అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిండునూరేళ్ల అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పందలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీ నారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి, కంజుల రంగారెడ్డి, కంజుల వెంకటరెడ్డి, గౌడపేరు సామ్యేలు, గోచిపాతల లింగయ్య, గోచిపాతల దావీదు, గోచిపాతల దాసు, గోచిపాతల యేసురత్నం, వర్ల జోసఫ్ కిషోర్, వర్ల టార్జన్, వర్ల ప్రేమ్ కుమార్, గోచిపాతల బద్రి, గోచిపాతల అహరోను, వర్ల వినోద్ కుమార్, గోచిపాతల మహేష్, గౌడపేరు కార్తీక్, కందుకూరి శ్రీనివాసులు, కన్నెదారి మాల్యాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**లింగసముద్రం, జులై 4, ప్రభాతవార్త** మండల కేంద్రమైన లింగసముద్రంలోనే కోటయ్య సమాధి సెంటర్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం ఆధ్వర్యంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 49వ జన్మదిన వేడుకను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. భారీ కేక్‌ను ఏర్పాటు చేసి బాణసంచాలు పేలుస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాయబ్ రసూల్, అడపా రంగయ్య, అడపా నరసయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, రాజారపు మాలకొండయ్య, పూరిమిట్ల మాల్యాద్రి, గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు జంపాల శివప్రసాద్, జనసేన నాయకులు శ్రీనివాసులు, ఉట్లపల్లి మాధవ, కూరపాటి భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూయువకుడి ఆవేదన



**వరికుంటపాడు, జులై4, ప్రభాతవార్త:** తమకు వారసత్వంగా వస్తున్న భూమికి ట్రెన్‌సింగ్‌ను ఏర్పాటు చేసు కుంటుంటే తమ బాబాయె అడ్డుకోవడంతోపాటు తనపై, తన కుటుంభంపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడంటు మండలంలోని డక్కునూరు గ్రామానికి చెందిన దేవరపు మధు ఆవేదనను వ్యక్తంచేశాడు. శుక్రవారం ఆయన తన పొలంలోనే విలేకర్లతో మాట్లాడుతు గత పది సంవత్సరాలుగ ఆస్తి వివాదాలతో తన బాబాయ్ నాకు టుంబాన్ని తీవ్రంగ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రెండేళ్ళక్రిత పోలీసులు పెద్దమనుషులు సమక్షంలో స్థిరా స్తులను బాగపంపకాలు చేసుకున్నామని అయితే తనకు వచ్చిన భూమిలో ప్రస్తుతం ట్రెన్‌సింగ్ ఏర్పాటుచేసుకుంటుంటే రాజకీయ కారణాలతో అడ్డుకోవడమేకాక తనను బెదిరిస్తున్నాడని వాపోయా డు. ఈ విషయంపై పూర్తి సాక్షాలతో పోలీసులకు ఫిర్యాదుచేసిన వారిపై చర్యలు తీసుకోకపోగ తిరిగి తనపైనె అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తంచేశాడు. అందరి సమక్షంలో పంపకాలు చేసుకొన్నా తిరిగి సర్వే చేయించాలంటు తనబాబాయి అడ్డుచెబుతుండడం తన కుటుంబానికి ఇబ్బందికరంగా మారిందని కావున ఉన్నతాదికారులు స్పందించి తనపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## అభివృద్ధే తన లక్ష్యం: ఎమ్మెల్యే



**వరికుంటపాడు, జులై4, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగ అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాకొల్లువారిపల్లి గ్రమంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింట తిరుగుతు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలగూర్తి వివరించారు. రాష్ట్రంలో ఆర్దిక ఇబ్బందులను అదికమించి సూ పర్‌సిక్స్ పదకాలను అమలు చేస్తు మనప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంశించేల పాలనసాగు తుందని కొనియాడారు. విద్యాభివృద్ధికి శ్రీకారంచుట్టి మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండ నాణ్య మైన భోజనం, విద్యాకిట్లు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టి కన్వీనర్ చంద్ర మధు సూదన్‌రావు, జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర మండల గ్రామ కూటమి నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, బూతు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలి



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా చూడాలని సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు అన్నారు. కీటకజనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా శుక్రవారం కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెర్లోపాలెం ప్రాథమిక పాఠశాలలో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. దోమల నియంత్రణకు గానూ దోమ తెరలు వాడడమే కాకుండా వేపాకు పొగ అక్కడక్కడ వేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం డెంగ్యూ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, హెచ్ఎస్ ఇలియాజ్, హెచ్‌వీ విజయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు సురేష్, అంగన్‌వాడీ టీచర్లు భవాని, కవిత, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**నెల్లూరు, జులై 4, ప్రభాతవార్త-వైద్యం** 33/11కేవీ వెంకటేశ్వరపురం సబ్ స్టేషన్‌లోని 11కేవీ జనార్ధన్ రెడ్డి కాలనీ ఫీడర్‌లో మరమ్మత్తుల కారణంగా జనార్ధన్‌రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలిపారు.

## వెంగళరావునగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు



**ఉదయగిరి, జులై 4 ,ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని శుక్రవారం గండిపాలెం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న జాతీయ డెంగ్యూ మాసోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారిణి ఈ.హుస్సేనమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడు తూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వినీత, ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషద్ బాబు, శివకుమారి ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు పీటీఎం లక్ష్యం : ఎంఈఓ



**ఉదయగిరి, జులై 4 ,ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఈఓ-2 తోట శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మరింత కొత్తగా ఆవిష్కరించేందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ పేటీఎం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఉదయగిరి ఎంఈఓ-2తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో మెగా పీటీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇందుకు ఆయా పాఠశాల హెచ్‌ఎంలు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు సంసిద్ధం చేయాలని సూచించారు. అలాగే పిటీఎం కార్యక్రమంలో విద్యార్ధుల భవిష్యత్తు వారి ఫ్రోగ్రెస్ రిపోర్టు తల్లిదండ్రులకు చూపించడం తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులను స్కూల్‌కి సక్రమంగా పంపాలని ఆయన అన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు మగవారికైతే కుర్చీ ఆటలు, ఆడ వారికైతే ముగ్గుల పోటీలు నెగ్గిన వారికి బహుమతులు తదితర అంశాలు ఉంటాయని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజనం పిల్లలకు సక్రమంగా అందేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ఎదగాలి



**వింజమూరు, జులై 4, ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యార్థి దశలో ఎదగాలని విశ్రాంత కలెక్టర్ వెలుగోటి రాములు పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో కెరియర్ గైడెన్స్ అండ్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి వెలుగోటి రా ములు హాజరయ్యారు. మాట్లాడుతూ పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు జ్ఞాపక శక్తిని ఎలా పెంచుకోవాలి, పేదరికం నుంచి ఎలా బయ టపడాలి ఏ విధంగా అభివృద్ధిలోకి రావాలి కెరియర్ లక్ష్యాలను చేరుకోవడానికి సరైన వృత్తిని ఎంచుకోవడానికి ముందు నుండి ప్రణాళికతో విద్యార్థులు వెళ్లాలన్నారు. ఆసక్తులకు అనుగుణంగా ఎలా మరలించుకోవాలి అనే విషయం మీద ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. చదువుకి పేదరికం అడ్డుకాదని తెలిపారు. ఎంతో మంది కార్మికులు ఆటో రిక్షాలు బేల్దారిలు తమ పిల్లలను చక్కగా చదివించి ఉన్నత స్థానాలలో నిలిపిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. విద్యార్థులు మొదటి నుంచి ప్రణాళిక బద్దంగా చదివితే ఉత్తమ ఫలితాలు పొందడం సులభంగా ఉంటుందన్నారు. దాంతో తన పేదరికాన్ని జయించవచ్చని తెలిపారు. ముఖ్యంగా తన కెరియర్‌ను సక్రమమైన మార్గంలో మలుచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్దగా మనసుపెట్టి వినాలని తద్వారా వాటిని చదివినట్లయితే పూర్తి స్థాయిలో జ్ఞాపకం ఉంటుందన్నారు. బట్టి విధానాన్ని కాకుండా సృజనాత్మకతతో ఆలోచించి జవాబులు రాయాలన్నారు. అప్పుడే మనలో ఉన్న సృజనాత్మకత మేధాతనము ఉట్టిపడుతుందన్నారు. విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్వీ సీతారామయ్య, ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా ప్రాజెక్టుకు వాహనం లేక డ్రైవర్ ఖాళీగా ఉన్న విషయమై వెంటనే తగు చొరవ తీసుకుంటామని స్త్రీ సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జయలక్ష్మి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తమ రీజన్ పరిధిలో మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా చేసేలా ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందన్నారు. తప్పనిసరిగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో గర్భవతులకు, బాలింతలకు టేక్ హోమ్ డెలివరీ ఇచ్చే సమయంలో తప్పనిసరిగా ఫేస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ ప్రక్రియ జులై 1వ తేది నుంచి పారదర్శకంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకుంటున్నామన్నారు. కోవూరు ప్రాజెక్టులో గత ఐదు సంవత్సరాలుగా వాహనం లేక డ్రైవర్ ఖాళీగా ఉంటూ లక్షలాది రూపాయలు జీతం తీసుకుంటున్న విషయమై ప్రభాతవార్త వివరణ కోరగా.. దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలన చేపడతామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా సుమారు 60 లక్షలకు పైగా డ్రైవర్ ఎటువంటి పని లేకుండా ఖాళీగా ఉంటూ జీతం తీసుకున్న విషయాన్ని పరిశీలిస్తామని ఆమె పేర్కొనడం గమనార్హం. అదేవిధంగా కేంద్రాల్లో విద్యనందించే అంగన్‌వాడీ కార్యకర్తలు ఇటీవల శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు.

## సర్వేలో ప్రభుత్వ భూమిగా వెల్లడి

### - బోర్డు నాటిన జలవనరుల శాఖ



**కోవూరు, జులై4 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి లారీ స్టాండ్ సమీపంలో సర్వే నెం.1009లో 10 సెంట్ల స్థలాన్ని గతంలో అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ నేత ఆక్రమించుకుని చుట్టూ ప్రహరీ కట్టుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం ఆ స్థలాన్ని పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ డీఈ వై. పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్‌లు నిశితంగా పరిశీలన చేపట్టి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నేత ఆక్రమించిన ఆ స్థలంలో 10 సెంట్ల స్థలం జలవనరుల శాఖకు సంబంధించిందని ఈ సందర్భంగా చేపట్టిన సర్వేలో వెల్లడైంది. ఈ ప్రాంతంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకు జలవనరుల శాఖకు సంబంధించిన స్థలంలో ఉందో అక్కడి వరకు ప్రత్యేకంగా సర్వే రాళ్ల ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా ఈ స్థలం జలవనరుల శాఖకు సంబంధించింది అని బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, వీటిని సర్వేయర్ల ద్వారా సర్వే చేపట్టి అది తమ శాఖదైతే ఆ ప్రాంతంలో బోర్డు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని ఏ ప్రాంతాల్లో అయిన ఎక్కడైనా జలవనరుల శాఖ స్థలాలు ఆక్రమణలో ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ఇప్పటికే ఈ స్థలం తమది తమది అంటూ రెండు వర్గాల వారు పోలీసుల చుట్టూ తిరుగుతున్న విషయం విధితమే.. ఎట్టకేలకు ఈ స్థలం జలవనరుల శాఖది అని గుర్తించడంతో ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది. నాడు ఈ స్థలం ప్రైవేట్‌ది.. నేడు ఈ స్థలం జలవనరుల శాఖదిజాతీయ రహదారిలో ఇరిగేషన్ కాలువ సమీపంలో ఉన్న నాడు-నేడు దృశ్యాలు ఇవి

## నాటుసారా స్థావారాలపైన దాడులు



బిట్రగుంట జులై 4 ప్రభాతవార్త: బోగోలు మండలం చెంచు లక్ష్మీపురం లో శుక్రవారం ప్రొబిషన్ శాఖ ఉన్నతదికారుల ఆదేశాల మేరకు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలిశెట్టి లక్ష్మీపసన్న అనే మహిళ వద్ద నుండి 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఆమె భర్త యోహాను పరారు కాగా భార్య పట్టుబడింది. ఈ దాడులలో ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.శ్రీని వాసులుఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు



**కావలిరూరల్, జులై 4, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలియచేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి కావలి పట్టణంలోని 8వ వార్డు చింతంవారి వీధిలోని 96, 97 బూత్‌లలో పర్యటించడం జరిగింది. వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టిడిపి యాప్‌లో అప్‌లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అందచేయబోయే పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యల సత్వర పరిష్కారంకోసం కృషిచేయడం జరుగుతుందని తెలియచేశారు. అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు ఏమి కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతుందన్నారు. అర్హులకు సమయానికి ఎన్‌టిఆర్ భరోసా అందుతుందని తెలిపారు. ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం నగదు అందాయని త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతున్నాయన్నారు. వీటితోపాటు మరెన్నో సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమౌతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్ష ప్రధానకార్యదర్శులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, రాష్ట్రకార్యదర్శి మొగిలి కల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతగంటి అలేఖ్య, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్రయాదవ్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, కెయస్‌యస్ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి తథాగాతుడు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, విద్యాదాత స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి (డిఆర్) కొన్ని లక్షల మందికి విద్యాదానం చేసి వారి జీవితాలకు వెలుగులు చేకూర్చారని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలియచేశారు. కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ నందు డిఆర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. బెజవాడ రవికుమార్ మాట్లాడారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మిన దొడ్ల రామచంద్రారెడ్డి విశ్వోదయ విద్యాసంస్థలు స్థాపించడం జరిగిందన్నారు. విశ్వోదయ, జవహర్‌భారతి, విట్స్ సంస్థల్లో చదివినవారు వివిధ రాష్ట్రాలలో జిల్లా కలెక్టర్లుగా, పోలీసు అధికారులుగా ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. వందలాదిమంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ టి.రవిప్రకాష్ మాట్లాడారు. డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కావలి పట్టణంలో మొట్టమొదటి రెడ్‌క్రాస్ సభ్యులని తెలిపారు. విశ్వోదయ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ శాఖలు ప్రారంభింపచేసి పట్టణంలో రెడ్‌క్రాస్ ఉద్యమానికి బీజం వేశారన్నారు. అనంతరం తలసేమియా డే కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాలలకు మందులు, పౌష్టికాహారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సివిల్ ఇంజనీర్ అళహరి శ్రీనివాసకుమార్, డాక్టర్ కె.మాధవరెడ్డి, తలసేమియా వైద్యశాల వైద్యులు డాక్టర్ పాముూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, రోటరిక్లబ్ అద్యక్షులు ఎ.రమేష్‌రెడ్డి, ఐఎంఎ ప్రతినిధి డాక్టర్ నళిని పద్మ, రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, తలసేమియా డేకేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలిదశ విజయప్రారంభం



**బిట్రగుంట జులై 4 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే శ్రీ దగ్గుమాటి వెంకట క్రిష్ణ రెడ్డి ఆదేశాలమేరకు విశ్వనాధరావుపేట పంచాయతీ 186వ బూత్ నందు "సుపరిపాలన కార్యక్రమం" శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, గ్రామాభివృద్ధికి నాంది పలికేల ఈ కార్యక్రమంను రూపొందించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అందించే సేవలను ఇంటింటికీ చేర్చే మహోన్నత లక్ష్యంతో ముందుకు సాగేలా కరపత్రాలు పంపిణిచేశారు.. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు , కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, బూత్ కో ఇంచార్జి పేట శ్రీధర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తోట ప్రసాద్ , అడపా ప్రసాద్, పొట్టేళ్ల హరిబాబు బంక జయరాజు, శివ కోటయ్య, సుజన్, గౌతమ్, ఎస్కే రఫీ, చిలకా జానకి రామయ్య, షేక్ అఖిల్ , బొడ్డు ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, పార్టీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీర్ల పండుగ సందడి



**జలదంకి, జులై4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జలదంకిలో మోహర్రం వేడుకలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. పీర్ల పండుగ సందడితో కుల, మతాల కతీతంగ గ్రామంలో భక్తిభావం వెల్లి విరిసింది. స్థానిక పీర్ల సావడిలో ముత్తవాలి వారసులు భక్తిశ్రద్దలతో పీర్లను ప్రతిష్టించారు. చావడి మంగిట ఆనందోత్సహాలమద్య గుండంను తీశారు. ఆప్రాంతమంతా విద్యుత్‌దీప కాంతులతో మిరిమెట్లు గొలిపేల చేశారు. ఈసందర్భంగ పీర్ల ఊరేగింపు దప్పు వాయిద్యాలు, డిజె సౌండ్లు మద్య ఉత్సాహంగ సాగింది. బాణాసంచా పేలుళ్ళు, యువత నృత్యాల మద్య ఉత్సవం లయబద్దంగ వీధులవెంట కొనసాగింది. ఇళ్ళ ముంగిళ్ళలో పీర్లకు మంగళ హారతులు పట్టారు. నిర్వాహకులు వీభూదిబొట్లుపెట్టి ఆశీర్వదించారు. రాత్రివేళ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మూడురోజులపాటు సాగే ఈమొహర్రం వేడుకలకు అన్ని ఏర్పాట్లను ముత్తవాలి వారసులు అల్లాభాష, పెదనాయబ్‌రసూల్, నాయబ్‌రసూల్, కమిటి సభ్యులు భాషాసాహేబ్, రసూల్, ఖాజావలి, ఫయాజ్, ఖాజారంతుల్లా, గులాం, రఫి, బాబాజి తదితరులు పకడ్బందిగ చేపట్టి ప్రశంశలందుకున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**కోవూరు, జులై 4, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగుల్లో ఇటీవల కాలంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నారు.. బాధ్యతగా వారికి కేటాయించిన పనులు సక్రమంగా చేస్తున్న దాఖలాలు లేవు.. ఏదో ఉదయం 10 గంటలకు రావడం సాయంత్రం 5గంటలకు వెళ్లిపోవడం జరుగుతుందే తప్ప వాస్తవంగా వారికి కేటా యించిన పనులు సక్రమంగా చేస్తున్న దాఖలాలు లేవని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశం మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, డ్వామా సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో గృహ నిర్మాణాలు చేసుకునే బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రభుత్వం ద్వారా అదనపు డబ్బు వారి ఖాతాలో పడినా నిర్మాణాలు మాత్రం వేగవంతం కాలేకున్నాయన్నారు. నిధులు పడిన లబ్దిదారులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెళ్లి స్వయంగా మాట్లాడితే నిర్మాణాలు వేగవంతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఆదిశగా పనిచేయాలని లేనిపక్షంలో అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లురెడ్డి గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా సిబ్బంది ఉన్నారు.

## మర్రిపాడులో ఘనంగా పీర్ల ఉత్సవం



**మర్రిపాడు, జులై 4, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మర్రిపాడులో శుక్రవారం మొహరం ఉత్సవాలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహజంచారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు ఈపండుగను జరుపుకుంటారు. పీర్ల చావిడిలో ని పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మాకు ఆధార్ కార్డులు ఇప్పించండి సార్



**నెల్లూరు కలెక్టరేట్, జులై 4, ప్రభతవార్త** మాకు ఆధార్ కార్డు ఇప్పించండి అంటూ రూరల్ ని యోజకవర్గం కొత్త. ఎలాంటి గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు కలెక్టరేట్లో అధికారుల ముందు మొరపెట్టుకున్నారు తొలిత ఐటిడిఏ ఆఫీస్‌కి వెళ్ళిన వీరికి అక్కడ, డొమెసిల్ సర్టిఫి కెట్ అడగడంతో వీళ్ల రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగి దాన్ని రూరల్ తాసిల్దార్ వద్ద సంపాదించగా ఆధార్ కేంద్రాలు వద్ద డొమెసిల్ సర్టిఫికెట్ ఇప్పుడు చెల్లుబాటు కావడం లేదని లేట్ బర్త్ సర్టిఫికెట్ ఉంటేనే ఆధార్ చేయడం అవుతుందని చెప్పడంతో అక్కడ వేణుతిరిగి కలెక్టరేట్‌కి వచ్చి ఇక్కడ అధికారులు ముందు మొరపెట్టుకున్నారు. గతంలో నెల్లూరు పర్యటనకై వచ్చిన గిరిజన శాఖ మంత్రి గిరిజనులకు ఆగస్టు 15 లోపల ప్రతి ఒక్కరికి గిరిజనులుకు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. కానీ యుఐ డిఏఐ, గిరిజనులకు డొమెసిల్ సర్టిఫికెట్, ప్రక్రియ నిలిపివేయడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.

## అదానీ కృష్ణపట్నం పోర్ట్ వరుస సరుకు రవాణా రికార్డులు



**ముత్తుకూరు, జూలై 4, ప్రభాతవార్త** అదాని పోర్ట్స్ లిమిటెడ్ యొక్క అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, జూన్ 2025లో అత్యధికంగా 5.8 5 మిలియన్ మెట్రిక్ టన్నుల, నెలవారీ కార్గో వాల్యూమ్‌ను నమోదు చేయడం ద్వారా కొత్త మైలురాయిని చేరుకుంది. ఇది గత నెలలో 5.74 ఎంఎంటి రికార్డును అధిగమించింది. వరుసగా రెండవ నెలలో కూడా రికార్డును బద్దలుకొట్టింది. ఎకెపిఎల్ సిఈఓ జగదీష్ పటేల్ ఈ విజ యాన్ని సమష్టి కృషి, కార్యాచరణ నిబద్ధత వలన జరిగిందని తెల్పారు. ఈ మైలురాయి ప్రతి ఉద్యోగి యొక్క అ విశ్రాంత కృషి, సమన్వయంతో పాటు అచంచలమైన అంకిత భావానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దీన్ని సా చేసినందుకు మా ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు మరియు విలువైన కస్టమర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు. పోర్ట్ ప్రారంభం నుంచి ఇంత పెద్ద వాల్యూమ్‌ను సాధించడం ఇది రెండవసారి మాత్రమే. ఈ మైలురాయిని ఎకెపిఎల్ గ్రౌండ్ టీం యొక్క పనితీరు, నిబద్ధత, జట్టు కృషి పోర్ట్ యొక్క కార్యాచరణ సామర్థం వృద్ధి పథాన్ని సూచిస్తున్నారని తెలిపారు. ఈ పనితీరుతో అదానీ కృష్ణపట్నం పోర్ట్ భారతదేశ తూర్పు తీరంలో ప్రముఖ లాజిస్టిక్స్ మరియు కార్గో హబ్‌గా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది, దేశం యొక్క పెరుగుతున్న సముద్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది.

## జెడ్పీలో అల్లూరికి ఘన నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 4, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘనంగా నివాళ్ళు అర్పించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ మోహన్ రా వు ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అనం అరుణమ్మ మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం ప్రాణాలు అర్పించిన, స్వాతంత్ర్య సమరయోధుని అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని జరుపుకుం టున్నాం అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో, అందరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడి ద్వారా యూనిట్ ఏర్పాటు




**నెల్లూరు కలెక్టరేట్, జులై 4, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ, నెల్లూరు వారి ఆధ్వ ర్యంలో సీడాప్, సెంచూ రియన్ యూనివర్సిటీ ద్వారా ఎంటర్‌ప్రైజ్ ఆధారిత శిక్షణా కార్యక్ర మాలు, సబ్సి డి ద్వారా యూనిట్ ఏర్పాటు చేయటకు గాను, శిక్షణ కార్యక్రమం శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నందు నిర్వహించడం జరి గినది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎన్. భాను శ్రీ పాల్గొని యువ తను ఉద్దేశించి మాట్లాడారు. యు వత మంచి యునిట్స్‌ను ఏర్పాటు చేసుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అలాగే ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్‌డిఏ నెల్లూరు. వి.నాగరాజ కుమారి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేసిన విషయాలను జాగ్రతగా తెలుసుకొని యువత తమ గ్రామ పరిధిలో యూనిట్లు ను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు. ఇందుకు గాను ఏమైనా సందేహాలు వుంటే డిఆర్‌డిఏ, సీడాప్ కార్యాలయంలో సంప్రదించ వలసినదిగాతెలియజేసారు. పి. హైమవతి, జేడిఎం, సీడాప్, సెంచూరియన్ యూని వర్సి టీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్. బిశ్వజిత్ సాహూ, అరబింద ఉపాధ్యాయా, జి.శేఖర్, సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పి4 కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 4, ప్రభాతవార్త** జిల్లాలో పి4 కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ మొదలు పెట్టినట్లు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం అమ రావతి సచివాలయం నుంచి పి4 కార్యక్రమం అమలుపై సీఎం చంద్ర బాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, శాసనసభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరే ట్లోని శంకరన్ హాలు నుంచి జేసీ, అధికారులు హాజరయ్యారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూ లించడమే పి4 కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా, ఈ దిశగా పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న మార్గదర్శిలను ఎంపిక చేయాలని సీఎం సూచిం చారు. ఆగస్టు 15లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో బంగారు కుటుంబాలు, మార్గదర్శిలను ఎంపిక చేస్తున్నట్లు, అందరిని సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సిపివో నరసింహారావు తదిత రులు పాల్గొన్నారు.

## 20 ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పోలీసు శాఖకు మంజూరు చేసిన 20 నూతన ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు మరింత తోడ్పాటు ఉంటుందని, పగలు, రాత్రి గస్తీ తిరి గేందుకు, అవసరమైన సమయాల్లో సంఘటనా స్థలాలకు త్వరగా చేరేందుకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ వాహనాలను నెల్లూరు ట్రాఫిక్, నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, ఆత్మకూరు, కావలి, కందుకూర్ సబ్ డివిజన్‌లకు ప్రాధాన్యత క్రమంలో కేటాయించ బడ్డాయి. వాహనదారులు రోడ్లపై ప్రయాణం చేసే సమ యంలో ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో సురక్షిత ప్రమాద రహిత ప్రయాణం, నగరంలో ట్రాఫిక్ సవాళ్లను అధిగమించేందుకు పరిస్థితులు పూర్తిగా అధ్యయనం చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నియంత్రణకు తగిన ప్రణాళికలు వేస్తున్నట్లు వెల్లడించారు. నెల్లూరు నగర జనాభా పెరుగుదల, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వలసలు, వాణిజ్య ప్రాంతం కావడం వలన నిత్యం వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రాకపోకలు, విద్యాసంస్థల కేంద్రంగా ఉండటం తదితర కారణాల వల్ల ట్రాఫిక్ నిర్వహణ అంశం ఒక సవాలుగా మారిందని, అయినా కూడా అన్ని విభాగాల సమన్వయంతో సత్ఫలితాలు దిశగా వెళ్తున్నట్టు తెలిపారు. అవగాహనా లోపం, అధిక వేగం, వ్యతిరేక దిశలో ప్రయాణం, లైసెన్స్ లేకుం డా వాహనం నడపటం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్ వలనే రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులను, స్కూల్ పిల్లలను పరిమితికి మించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ డీఎస్పీ పి సింధుప్రియ, రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ చంద్రమోహన్, టౌన్ సిఐలు, ఆర్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైసీపీ పాలన అరాచకం :ఎమ్మెల్యే



**వెంకటాచలం జులై 4 ప్రభావత వార్త:** ఐదేళ్ల వైసీపీ ప్రభు త్వంలో పూర్తిగా అరాచకాలు, కబ్జాలు పనులు చేయకుండా నిదులు డ్రా చేసుకోవడం తప్ప చేసింది ఏమి లేదని సర్వే పల్లి ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల పరిధిలోని తాటిపత్తి పాళెం గ్రామంలో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఇం టింటికి వెళ్లి టిడిపి ప్రభుత్వం అందజేసిన ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన టిడిపి చేసిన పనులు కనిపిస్తున్నాయని వైసీపీ హ యాంలో ఒక్క పని కూడా జరగలేదని ధ్వజమెత్తారు. తాటిపత్తిపాళెం గ్రామస్తులు తెలిపిన గిరిజనలు సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టు నుంచి ఉచిత ప్రయాణం అమలు చేశామన్నారు. చంద్రబాబు దూరదృష్టి, అపార అనుభవంతో రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా తయారు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సర్వేపల్లి లో నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన డ్రైన్లు సమ స్య ఉందని దానిని త్వరలో పూర్తి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఏడాది పరిపాలన పూర్తి సందర్భంగా ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఘణంగా స్వాగతం పలుకుతున్నారు అని అన్నా రు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని సర్వేపల్లి నియో జకవర్గంలో చంద్రమోహన్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెట్టించటం ఖయం అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. స్వైర విహారం చేస్తున్న దోమల కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఊరిలోనూ ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ జెడ్.శివప్రసాద్, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, కుంకాల నాగేంద్ర ప్రసాద్ రాధాకృష్ణ నాయుడు, రాధా కృష్ణా రెడ్డి, నిప్పుదల రమేష్, ఆకుల రమణయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

-పర్యాటక కేంద్రంగా చెముడుగుండ చెరువు చెముడుగుంట వద్ద జాతీయ రహదారి వద్ద ఉన్న చెరువును పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేంకు, కోడూరు బీచ్‌ను కూడా అద్భుతంగా తీర్చిదిద్దేంకు ప్రత్యేక ప్రణాలు చేశామని ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్ తెలిపారు







## జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన కడివేటి అన్వేష్‌కుమార్‌రెడ్డి

బుచ్చి జులై 4 ప్రభాతవార్తమాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర స్థాయి యువజన విభాగం సమావేశంలోబుచ్చిరెడ్డిపాళెంకి చెందిన రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ కడివేటి అన్వేష్‌కుమార్‌రెడ్డి అమరావతిలోకలిశారు. గతంలో అన్వేష్ కుమా ర్‌రెడ్డి బెంగుళూరులో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన విషయం ఆయనగుర్తు చేశా రు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రసన్నన్కి చెయ్యి ఏలా ఉంది అంటు అడిగినట్లు తెలిపారు. అలాగే రజిత్‌కుమార్‌రెడ్డి ఏలా ఉన్నాడు అని కూడా అడిగారని చెప్పారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయమని సూచించినట్లు అన్వేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. జగనన్నను కలవడం చాలా ఆనందంగా ఉందని అన్వేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



## కూటమి ప్రభుత్వ సుపరి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు :

### బాణా శ్రీనివాసులురెడ్డి



**సంగం జూన్ 4 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకర్గ శాసనసభ్యులు దే వాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు మండలకేంద్రమైన సంగం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లా డుతు గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు. ప్రజల కష్టాలు తీరా లంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి రాష్ట్రం బాగుంటుందని భావించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఊహించని విధంగా ఎక్కువ అసెంబ్లీ స్థానాలు ఇచ్చి కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని అన్నారు. అదే విధంగా దేవదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి నాయ కత్వంలో ఆత్మకూరు నియోజకర్గం అభివృద్ధిలో దూసుకొని పోతుందని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కర్నాటి రవీం ద్రరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాగం గిరి, క్లస్టర్ ఇంచార్జి దండే పెంచలయ్య, యూనిట్ ఇంచార్జులు బాణా రమణారెడ్డి, సుమన్, చరణ్‌కుమార్, మైనార్టీనాయకులు షేక్ ముత్తాహార్, సంగం గ్రామ అద్యక్షులు చల్లా నాగరాజు , సంగమేశ్వర దేవాలయ ఉత్సవ్ కమీటి చైర్మన్ గునుపూడి గిరిబాబు, గువ్వల శ్రీనయ్య, ఉండా సుబ్బారావ్, నారె ప్రసాద్, గురిగే రమణయ్య, జగన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మన్నెమాల మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** కావలి మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణ మ్మ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం కావలి పట్టణంలోని సుకు మార్‌రెడ్డి నివాసానికి వెళ్లి అన్నపూర్ణమ్మ భౌతికకాయాన్ని సంద ర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అన్నపూర్ణమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారి కుటుంబస భ్యులను పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి రాష్ట్రకార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 13 వార్డులో కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ, జొన్నవాడ దేవ స్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు నేతృత్వంలో సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిధిగా బుచ్చి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీని వాసులు వ్యవహారించారు. ఈ సందర్భంగా జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనా యుడు మాట్లాడుతు మా నాయకురాలు కోవూరు శాసనససభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాను సారం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అబివృద్దిని గురించి వివరిస్తున్నామని ఆయన తెలిపారు. పెన్షన్ 4 వేలు, తల్లికి వందనం వంటి స్కీములు అమలు చేయడం ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు, మూడు సిలిండర్లు గ్యాస్ అందించడం వంటి వాటికి ప్రజలు విశేషంగా స్పందిసు న్నారని ఆయన తెలిపారు. తెలుగుదేశం నాయకులు ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పాలనలో ప్రతి ఇంట సంతోషమే

### - నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి



**సంగం జులై 4 ప్రభాతవార్త** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో నీటి సంఘం అద్యక్షులు సీనియర్ తెలుగుదేశంనాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీని వాసులురెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. 4 వేల రూపాయాలు పెన్షన్, తల్లికి వందనం, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు, ఇలా సూపర్ సిక్స్ హామిలన్ని నెరవేరుస్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళుతున్నారని అన్నారు. దేవా దాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి నాయత్వంలో ఆత్మకూరు నియోజకర్గం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణి చేశారు. టిడిపినాయకులు ఆత్మకూ రు నియెజకవర్గం మహిళా నాయకురాలు మంజులనాయుడు, వెంగళరెడ్డి తదితరులున్నారు.

## నారాయణలో రాష్ట్రస్థాయి 32వ న్యూరో కాన్ సదస్సు ప్రారంభం



నెల్లూరు, జులై 4, ప్రభాతవార్త -వైద్యం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏపీ న్యూరో ఖాన్ సదస్సును నెల్లూరు న్యూరో క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ మా ట్లా డుతూ జులై4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగే ఈ సదస్సులో మొదటి రోజు వర్క్ షాపు నిర్వహిస్తున్నామని మందులతో తగ్గని మూర్ఛ వ్యాధికి సర్జరీ విధానాల గురించి వెన్నునొప్పి, స్ట్రోక్ తదితర జబ్బులకు సంబంధించి వైద్య రంగంలో అవలంభిస్తున్న అత్యాధునిక చికిత్స పద్దతుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందువలన రోగులకు ఎంతో మేలు జరు గుతుందని, ఈ రాష్ట్ర స్థాయి సదస్సును నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించేందుకు సహకరించిన డాక్టర్ పొంగూరు నారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ న్యూరో సన్సెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంకట రమణమూర్తి మాట్లాడుతూ తల గాయాలు బ్రెయిన్ ట్యూమర్స్ మూర్ఛ, చిన్న పిల్లల్లో వచ్చే న్యూరాలజి కల్ సమస్యల గురించి ఈ సెమినార్ లో చర్చించడం జరుగుతుందని, ఈ సెమినార్‌ను నెల్లూరు న్యూరో క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సంపత్ ప్రెసిడెంట్ డాక్టర్ పీఎస్‌రెడ్డి అలాగే రాష్ట్ర న్యూరో సైన్సెస్ అసోసియేషన్ తరుపున నారాయణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ సాయి కిరణ్ మేము నలుగురం కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన డాక్టర్ పొంగూరు నారాయణికి, వైద్యులకు వైద్య విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నెల్లూరు న్యూరో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పీఎస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ రాష్ట్ర స్థాయి సదస్సును 2007, 2017లో నిర్వహించామని ఇప్పుడు మూడో సారి నిర్వహిస్తున్నామని ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ సదస్సులో దేశ నలుమూలల నుండి సుమారు 600 మందికి పైగా వైద్యులు 70 మందికి పైగా వక్తలు పాల్గొంటున్నారని తెలిపారు.

## ప్రభుత్వ భూమిగా వెల్లడి

**కోవూరు, జూలై 4, ప్రభాతవార్త :** నాడు ఈ స్థలం ప్రైవేట్‌ది.. నేడు ఈ స్థలం జలవనరుల శాఖది జాతీయ రహదారిలో ఇరిగేషన్ కాలువ సమీపంలో ఉన్న నాడు-నేడు దృశ్యాలు ఇవి






## మన్నెమాల అన్నపూర్ణమ్మ నేత్రదానం



**కావలిరూరల్, జులై 4, ప్రభాతవార్త** మాజీ ఎఎంసీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ(90) మరణానంతరం నేత్రదానం చేశారు. గురువారం రాత్రి అమె మరణించిన వెంటనే మన్నెమాల సుకుమార్‌రెడ్డి రెడ్‌క్రాస్ సభ్యులకు సమాచారమిచ్చి తమ తల్లి కార్నియాలను సేకరించాలని కోరారు. జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ పాలకమండి సభ్యులు, అభయం సేవాసంస్థ నిర్వాహకులు ఇలింద్రశ్రీవాణి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి నేత్రాలను అందచేయడం జరిగింది. ఎల్‌వి ప్రసాద్ ఐ.ఇన్స్‌టిట్యూట్ టెక్నీషియన్ తన సిబ్బందితో వచ్చి సకాలంలో కార్నియాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్, అభయం సేవాసంస్థ ప్రతినిధులు శ్రీవాణి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డిలు సుకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుకుమార్‌రెడ్డి మాట్లాడారు. 90 సంవత్సరాల తమ తల్లి అన్నపూర్ణమ్మ కళ్లు మరో ఇద్దరికి చూపు కల్పించడం తమకు సంతోషంగా, గర్వంగా ఉందని తెలియచేశారు. ఇకపై తాను నేత్ర, అవయవదాన ఉద్యమాలకు అండగా ఉంటానని తెలియచేశారు.

## ఘనంగా మన్నెమాల అన్నపూర్ణమ్మ అంత్యక్రియలు



**కావలిరూరల్, జులై 4 ప్రభాతవార్త** కావలి వ్యవసాయ మార్కె టింగ్ కమిటి మాజీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి మాతృ మూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ(94) అంత్యక్రియలు శుక్రవారం బంధువులు, అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. వృద్ధాప్య సంబంధిత సమస్యతో గురు వారం రాత్రి అన్నపూర్ణమ్మ కన్నుమూశారు. ఈ విషయం తెలి సిన వెంటనే కావలి నియోజకవర్గ నాయకులు, ప్రజలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి కావలి పట్టణంలోని టీచర్స్ కాలనీలోని మన్నెమాల సుకుమార్‌రెడ్డి నివా సానికి తరలివచ్చి అన్నపూర్ణమ్మ భౌతికకాయాన్ని శుక్రవారం సందర్శించడం జరిగింది. ఆమె పార్థివ దేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి సుకుమార్‌రెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగిం ది. కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి అన్నపూర్ణమ్మ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసమే స్వర్ణాంధ్ర విజన్-2047 రూపకల్పన



కోవూరు, జూలై 4, ప్రభాతవార్త : సమాజంలో సంపద సృ ష్టించి దాని ద్వారా పేదలకు సంపద లాభాలు అందించడమే స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యమని జిల్లా పరిషత్ సీఈఓ మోహ న్‌రావు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్ర వారం ఆయన నియోజకవర్గానికి సంబంధించి విజన్-2047పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులు ఎప్పటికప్పుడు డేటా సేకరిస్తూ స్వర్ణాంధ్ర విజన్ 2047కు అనుగుణంగా అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**నెల్లూరు, జులై4 ప్రభాతవార్త-విద్య :** శుక్రవారం నగరం లోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని జిల్లా రైస్‌కాన్వాసింగ్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ ప్రధాన కార్యదర్శి సేగు షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , తమిళనాడు మా జీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షణ్ము ఖరావు మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఉంటూ 8సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఆయన చేసిన సేవలను భావి తరాల వారికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో రోశయ్య కాంసవిగ్రహాన్ని ఏర్పాటుచేసి సముచిత గౌరవాన్ని ఇచ్చిం దన్నారు. మన రాష్ట్రంలో కూడా అమరావతిలో, జిల్లాలోని ప్రధాన కూడలిలో రోశయ్య విగ్రమాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఆయనకు భారతరత్న ప్రకటించి ఆర్యవైశ్యుల ఆకాంక్ష తీర్చాలని కోరారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలను చేసుకున్నారు. ఆర్యవైశ్య నాయకులు కోట గురుబ్రహ్మం, ఎంపీ ఆంజనే యులు, సురేష్‌బాబు, శ్రీరాములు, మోహనరావు, దాసా లక్ష్మీనారాయణ, మంచి కంటి శ్రీనివాసులు, హే మంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలు సాధించిన భవాని



**నెల్లూరు, జులై4 ప్రభాతవార్త-విద్య :** చెక్ రిపబ్లిక్ లోని ఒలోమౌక్‌లో జరుగుతున్న అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ ఉమెన్‌గ్రాండ్ ప్రీక్స్ మన దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన జిల్లాకు చెందిన వి.భవాని 100మీటర్లు, 200 మీటర్ల పరుగుపందెంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రెండు బంగారు పతకాలు సాధించి దేశఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసింది. శాప్ అథ్లెటిక్స్ కోచ్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, కోచ్స్‌లో జసీమ్ శిక్షణతో భవాని ఈ ఘనతను సాధించి చరిత్ర సృష్టించింది. భవాని అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించటం పట్ల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, కార్యదర్శి వి.రామస్వామి, స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఆంధ్ర చైర్మన్ రవినాయుడు, విసి గిరిషాలు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రెండు రోజుల్లో రెండు బంగారు పతకాలు సాధించిన భవాని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమన్నారు. 2028 లో నిర్వహించనున్న పారా ఒలింపిక్స్‌లో కూడా భవాని దేశం తరపున ప్రాతినిధ్యం వహించి దేశ ప్రతిష్టను పెంపొందించేలా చేయ్యాలని , భవిష్యత్‌లో ఆమే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కాగా జిల్లాకు చెందిన భవాని అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించటం పట్ల జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి యతిరాజ్, జిల్లాలోని పలు క్రీడాసంఘాల ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## అల్లూరి, వంగవీటి, పింగళిలకు జనసేన ఘననివాళి



**నెల్లూరు, జులై4 ప్రభాతవార్త-విద్య :** మహనీయులైన అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగాల జయంతి, తెలుగుజాతి ముద్దు బిడ్డ మువ్వనెల జెండా రూపకర్త పంగళివెంకటయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా జనసే పార్టీ ఆధ్వర్యంలో వారి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం నగరంలోనిస్థానిక 13వ డివిజన్ సింహపురి హాస్పిటల్ సెంటర్ లో చాయివిత్ జన సైనిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా జనసేన నాయకులు వంగవీటి, అల్లూరి, పింగళిలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతఉ తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనలతో నిర్విరామంగా ఈ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగానే స్వతంత్ర సమర పోరాట యోధులు, దేశం గర్వించదగిన నాయకులను సర్కించుకోవటం, వారి సేవలను గుర్తుచేసుకోవటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. బావితరాలకు వారి సేవలను స్ఫూర్తిదాయకమన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కుడా ప్రముఖుల బాటలో పయనిస్తూ ప్రజాసేవకి అంకితమైయ్యారని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకులతో సమస్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, 13వ డివిజన్ నాయకులు పేనేటి శ్రీకాంత్, కృష్ణారెడ్డి, సుధామాదవ్, గుర్రం కిషోర్‌బాబు, శ్రీరాం , వీరమహిళలు నందిని, తదితరులు పాల్గొన్నారు,